## మాగనూరు కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం..

### భార్య మృతి భర్త, కూతురికి గాయాలు

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు09 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వెనకనుండి మోపెడ్‌ను లారీ ఢీకొన్న సంఘటనలో లలితమ్మ (32) అక్కడికక్కడే చనిపోగా శ్రీశైలం (37), చిన్నారి (8) గాయపడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బంధు వుల కథనం ప్రకారం కర్ణాటక, రాయచూరు పట్టణానికి చెందిన శ్రీశైలం, లలితమ్మ కూతురు చిన్నారిదంపతులు పట్టణంలో ఉన్న అతిపురాతనమైన పడమటి ఆంజనేయస్వామికి మొక్కు చెల్లించుకోవడానికి వస్తూ మాగనూరులో వాహనాల నియంత్రణ కోసం జిగ్ జాగ్‌గా ఉంచిన డ్రమ్ముల దగ్గర మోపెడ్ స్లో కావడంతో వే గంగా వచ్చిన లారీ వెనకన ఢీకొట్టడంతో కింద పడిన లలితమ్మ తలపై భారీ టైర్ వెళ్లడంతో అక్కడే మృతి చెందగా భర్త శ్రీశైలం, కూతురు చిన్నారికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకున్న మాగనూరు పోలీసులు పోస్టుమార్టంకై మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ నాగర్‌కర్నూల్ ఆగమవుతోంది...

### -10వ రోజు పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



ప్రజా ప్రస్థానంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ నాగర్‌కర్నూల్ ప్రజలు ఆగమవుతారని, మూడు గంటల కరెంట్ వాళ్ల పాలన కావాలో లేక 24 గంటలు కరెంట్ వాళ్ల పాలనలో నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతికి మళ్లీ అధికారమిస్తే మన నోట్లో మనమే మట్టికొట్టుకున్నట్లు అవుతుందన్నారు. కన్న తల్లికి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేసిస్త అన్నాడంట అట్ల ఉంది కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి 50ఏండ్లు అధికారమిస్తే కటిక పేదరికం, తినడానికి తిండి లేక, తాగడానికి నీళ్లు లేక ప్రజలు వలస బాట పట్టిన విషయాన్ని మరిచారని ఆయన గుర్తు చేశారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అలాంటి దుస్థితి మనకు ఎక్కడ కనిపించడం లేదన్నారు. 10వ రోజు శనివారం పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తాడూర్ మండలంలోని – మిగతా2లో..


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట












వార్త తెలుగు దినపత్రికకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


















## విదేశీ పర్యటనను ముగించుకొని వచ్చిన కేటీఆర్‌ను కలిసిన మంత్రి, ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** తెలంగాణకు పెట్టుబడులు, స్థానికులకు ఉపాధి లక్ష్యంగా అమెరికా మరియు దుబాయ్ పర్యటనలను విజయవంతంగా ముగించుకొని విచ్చేసిన పరిశ్రమల శాఖ మాత్యులు, బీఆర్ఎస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారాక రామారావును శనివారం అంబేద్కర్ సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో రాష్ట్ర అబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. మెరికా, దుబాయ్ దేశాల్లో జరిపిన చర్చలపై మంత్రి, ఎమ్మెల్యేలతో ముచ్చటించి త్వరలో తెలంగాణలో భారీ పెట్టు బడులతో పరిశ్రమలు స్థాపనకు చర్యలు చేపడుతున్నామన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, నార్లపురం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## 30.8ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్ నీటిమట్టం

**దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల కోయిల్‌సాగర్ ప్రాజెక్టులోకి శనివారం కూడ నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం 30.8 ఫీట్లకు చేరింది. తీలేర్ పంప్‌హౌజ్ ద్వారా కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలించడం ఆపేశారు. ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని సరఫరాను కూడ నిలిపివేశారు. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం త్వరగా పెరగడానికి ఆస్కారమేర్పడుతుంది. వర్షాలు కురవడం మళ్ళీ ప్రారంభం కావడంతో ప్రాజెక్టులోని వచ్చి చేరే వాగుల నుండి నీరు రావడం ప్రారంభమైంది. ప్రాజె క్టులో నీరు పాత అలుగు స్థాయిని 6రోజుల క్రితమే దాటిపోయింది. ప్రాజెక్టులో కనుచూపుమేర నీరే కనిపిస్తుంది. చల్లని గాలి, చుట్టూ పర్వతాలు..నీటి అలలు...ప్రాజెక్టు వద్దకు వచ్చే పర్యాటకులను మైమరపిస్తున్నాయి. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 1.7 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుగుతుంది.



## భూత్పూర్‌లో కాంగ్రెస్ నాయకుల అరెస్ట్..!!

**భూత్పూర్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త:** మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపుమేరకు ప్రాజెక్టుల సందర్శనకు శనివారం భూత్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కాగా ముందస్తు చర్యల్లో భాగంగా భూత్పూర్‌లో కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తల్ని భూత్పూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు అరెస్ట్‌కు నిరసనగా భూత్పూర్ పోలీస్ స్టేషన్ ముందు కొంత సేపు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారిని పోలీసులు వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు నర్సింహారెడ్డి, మొహ్మద్‌సాధిక్, హరియానాయక్, గోవర్ధన్‌గౌడ్, విజయ్‌కుమార్ అరెస్టయినవారిలో ఉన్నారు.




## ఆర్యవైశ్య భవన నిర్మాణ ఎస్టిమేషన్ కాపీ ఎమ్మెల్యేకు అందజేత...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్, మల్లిఖార్జున అన్నసత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, రాష్ట్ర మహాసభ కార్యదర్శి విసనకర్రల చంద్రకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలుస శ్రీరాములు, రాష్ట్ర మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ గుడిపల్లి రవిలతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి భవన నిర్మాణానికై చేపట్టిన ఎస్టి మేషన్ కాపీని ఎమ్మెల్యేకు అందించారు. శనివారం నాగర్‌కర్నూల్‌లోని మిడిదొడ్డి శ్యాంసుందర్ నివా సానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి విచ్చేసిన సందర్భంగా త్వరితగతిన ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మండల సంఘం అధ్యక్షులు గంధం ప్రసాద్, బిజినేపల్లి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస, సభ్యులు తదితరులు ఉన్నారు.



## ఆంజనేయస్వామికి పుష్కరస్నానం..

**ఆంజనేయస్వామిని దర్శించుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** మండలంలోని సామాన్‌పల్లి గ్రామంలో శనివారం ఆంజనేయస్వామికి పుష్కరస్నానం చేయించారు. అంతకు ముందు పవిత్ర కృష్ణా నది నుంచి తీసుకువచ్చిన కలశాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భజన కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేట జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ పూజా కార్యక్రమాలలో పాల్గొని తీరథ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వెంకటన్న, ఉపసర్పంచ్ పుష్పవతి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, భజన మండలి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



## సిసి రోడ్డును పరిశీలించిన మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజేష్‌గౌడ్

**మక్తల్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ భర్త మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజేష్‌గౌడ్ ఎమ్మెల్యే సహకారంతో ఏడవ వార్డులో పెద్ద ఎత్తున సిసి రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అందులో భాగంగా న్యూ మారుతినగర్‌లో వేస్తున్న సిసి రోడ్డు పనులను దగ్గరుండి చేయిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీ అన్ని హంగులతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహంరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నారని అందులో భాగంగానే పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడం జరిగిందని అందులో భాగంగానే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయిస్తున్నామని వార్డు తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.



## అంగన్‌వాడి గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి..

**జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** మండలంలోని సామాన్‌పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడి గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని పేట జడ్పీ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ అన్నారు. శనివారం సామాన్‌పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ, అంగన్‌వాడి భవనాలను పరిశీలించారు. రూ. పది లక్షలతో అంగన్‌వాడి, రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వెంకటన్న, ఉపసర్పంచ్ పుష్పవతి, గ్రామస్తులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## భక్తజనసందోహంతో పులకించిన మన్యంకొండ..!

**- శ్రావణ చివరివారం కావడంతో జిల్లా నలుమూలలనుండి తరలివచ్చిన భక్తులు, - వ్రతాలు చేసి మొక్కులు తీర్చుకొన్న భక్తులు**

**దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం శనివారం భక్తజనసందోహంతో పులకించిపోయింది. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం ముందున్న కోనేరులో పుణ్యస్నానాలు అచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైన శివాలయం, దిగువ కొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు దేవస్తానంలో కూడ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి దేవస్థానంలో కూడ భక్తులు పూజలు నిర్వహించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంత మంది భక్తులు వ్రతాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. జిల్లా నలు మూలల నుండి భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో మన్యంకొండ భక్తులతో పులకించి పోయింది. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వివిధ రకరకాల పూలు, అభరణాలతో స్వామి వారికి అలంకరించారు. దీంతో అలంకరణలో స్వామి వారు భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్తానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాససరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య, పర్యవేక్షకుడు నిత్యానందచారి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

**భక్తులకు అన్నదానం...** విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని మన్యంకొండలో స్వామివారి సన్నిధిలో లక్ష్మీవెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు యం.వెంకటుసుబ్బయ్య అధ్వర్యంలో సేవాభారతి ద్వారా ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి వచ్చిన కొన్ని వేల మంది భక్తులు పాల్గొని బోజనాలు చేశారు.


మన్యంకొండలో కోనేరులో భక్తుల పుణ్యస్నానాలు

**కొనసాగుతున్న శాంతిహోమం...** ఈ సందర్భంగా శాంతిహోమం కార్యక్రమాన్ని కూడ పురోహితులు సాంప్రదాయరీతిలో నిర్వహించారు. దాదాపు నెల రోజుల పాటు దేవస్థానంలో ఈ పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశేష మాసాన్ని పురస్కరించుకొని ప్రతి రోజు దేవస్థానంలో శాంతిహోమం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే బుధ, గురు, శుక్రవారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నారు. ప్రతి శనివారం స్వామివారి శేషవాహనసేవ నిర్వహిస్తారు.


మన్యంకొండలో స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

## రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ కేసులు పరిష్కరించుకోవచ్చు:జిల్లా న్యాయమూర్తి కుషా

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ కేసులను పరిష్కరించుకోవచ్చని జిల్లా న్యాయమూర్తి కె.కెషా అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదలత్ కార్యక్రమం ద్వారా ఇరువర్గాల రాజీ మార్గంతో కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రశాంతంగా బ్రతకడానికి ఇది మంచి అవకాశమని న్యాయమూర్తి తెలిపారు. అనేక సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేసి ఇరువర్గాలను రాజీచేసి న్యాయం చేస్తుందని తెలిపారు. తాను గతంలో ఆర్మూర్లో పనిచేసిన సమయంలో ఇద్దరు డాక్టర్లను రాజీ చేయించిన సంఘటన గురించి జిల్లా న్యాయమూర్తి వివరించారు. పోలీస్ స్టేషన్లను, కోర్టులు న్యాయానికి పెద్దపీట వేస్తున్నాయని రాజీ మార్గంతోనే అందరికి న్యాయం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. అడిషనల్ జిల్లా సెషన్ జడ్జి క్రిస్టియన్ అనిరోజ్ మాట్లాడుతూ రాజీ మార్గంతో అనేక కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను రాజీమార్గంతో పరిష్కరించి న్యాయం చేశారు. కార్యక్రమంలో జ్యుడిషియల్‌మెజిస్ట్రేట్ ఉదయ్‌నాయక్, ఏజిపి కృష్ణారెడ్డి, ఎపిపి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి ఆది మల్లారెడ్డి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ శ్రీనివాస్, ఎస్సై, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.


కేసులు పరిష్కరిస్తున్న దృశ్యం

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి...

**-కేసీఆర్ ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ బోనం ఎత్తుకొని నిరసన**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** ప్రభుత్వ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ ఇల్లా కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 8వ రోజుకు చేరుకుంది. దీంతో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు బోనమెత్తి సీఎం కేసీఆర్ చిత్రపటంతో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ గతంలో వనపర్తి సభలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన మాటను గుర్తు చేస్తూ అంబేద్కర్ సాక్షిగా ఆయన చిత్రపటానికి బోనాలతో వినతి పత్రాన్ని అందించారు. నిరసన శిబిరంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి యజ్ఞం నిర్వహించి ఇచ్చిన మాట గుర్తుకొచ్చి అమలు పరిచేలా అధికారులను ఆదేశించాలని యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని జీతంతో నిరుపేద పిల్లల విద్యకు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి కుటుంబాలకు దూరంగా ఉంటూ రోజుకు ఎన్నో కిలో మీటర్ల ప్రయాణం చేసి ఎండకు ఎండి, వానకు తడిచి ప్రమాదాలను సైతం లెక్క చేయకుండా వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్ విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్‌ను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.


అంబేద్కర్ చిత్రపటం వద్ద నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

## చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో నిరసన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఏపీ ముఖ్యమంత్రి కనుసన్నల్లో పనిచేస్తున్న సీబీసీఐడీ పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి నంద్యాలలో అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద శనివారం టీడీపీ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండీ.రియాజ్‌పాష ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో అరాచక పాలన కొనసాగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జెడ్ కేటగిరి భద్రత కలిగిన వ్యక్తిని సీబీసీఐటీ అరెస్ట్ చేయడం వెనుక ప్రస్తుత ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి హస్తం ఉందని ఆయన మండిపడ్డారు. ఎంపీ అవినాష్‌రెడ్డి మర్డర్ కేసులో నిందితులుగా ఉన్నప్పటికి ఆయనను కాపాడటకు ఆరోగ్యం బాగాలేదని ప్రజలను నమ్మించి కాపాడిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడును విడుదల చేయకపోతే తెలంగాణ, ఏపీలు అగ్నిగుండంగా మారుతాయని ఆయన హెచ్చరించారు. నిరసనలో టీడీపీ నాయకులు కొప్పుల రమేష్, ఎండీ.జాఫర్, డి.బాలకృష్ణ, రాము, సుల్తాన్, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

## స్థలం అభ్యంతరం.. భూమిపూజను అడ్డుకుంటాం..!

**రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మున్సిపల్ ఛైర్మన్ పావని**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో 150 పడకల ఆసుపత్రి రావడం సంతోషకరమైన విషయం కానీ స్థలం విషయంలో మాత్రం పార్టీ అభ్యంతరం చెబుతుందని బలవంతంగా భూమిపూజ చేయడానికి పూనుకుంటే బిజెపి పెద్దఎత్తున ఆందోళనతో అడ్డుకుంటామన్నారు. స్థలం విషయంలో త్వరలోనే తమ పార్టీ నిర్ణయం మేరకు జిల్లా కలెక్టర్ కలిసి స్థలం మార్పుపై అభ్యంతరం చెబుతామని ఆయన అన్నారు. శనివారం మక్తల్ విశ్రాంతి భవనంలో పట్టణ అర్బన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొండయ్య మాట్లాడుతూ 2017 ఎన్నికల సమయంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేస్తామని తెరాస పార్టీ హామీ ఇచ్చిందని, మళ్లీ ప్రస్తుత ఎన్నికల సమయంలో 150 పడకల ఆసుపత్రికి భూమిపూజ చేసి రాజకీయ లబ్ధికి పూనుకున్నారు. ఇప్పటి వరకు పట్టణకేంద్రంలో 150 పడకల ఆసుపత్రికి ప్రభుత్వం మంజూరి, నిధులు గెజిట్ జారీ పత్రాలను బయట పెట్టకపోవడంలో అనుమానాలు తావిస్తున్నాయని అన్నారు. ఆసుపత్రి నిర్మాణానికై ఏప్రిల్ మొదటి వారంలో కలెక్టర్ స్థలాన్ని పరిశీలించి ఇది ఎందుకు పనికి రాదని తిరస్కరించారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే స్థలాన్ని కలెక్టర్ ఓకే చేయడంలో ఆంతర్యం బయటపెట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కర్నెస్వామి, నరసింహారెడ్డి, ఎంపిటిసి బలరామిరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ అచల రాజశేఖర్‌రెడ్డి, రహీం పటేల్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు


విలేఖరులతో మాట్లాడుతున్న కొండయ్య

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

**మూకుమ్మడిగా బిఆర్ఎస్ నాయకుల ప్రెస్‌మీట్**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** మక్తల్ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి మూకుమ్మడిగా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు అహర్నిలు వారానికి ఆరు రోజులు మక్తల్‌లోనే ఉంటూ ప్రజల బాగోగులు చూసుకునే గొప్ప వ్యక్తి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రామ్మోహన్‌రెడ్డిపై పలువురు పార్టీతో సంబంధం లేకుండా పార్టీ పేరు చెప్పుకుని ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆరోపణలు చేస్తే ప్రతి ఆరోపణలు అవసరమైతే దాడులకు కూడా వెనకాడబోమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కావలి శ్రీహరి, మాగనూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, రామలింగం, అన్వర్ సాలం, జుట్ల శంకర్, హనుమంతు దాదాపు 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## చాకలి ఐలమ్మ వర్ధంతికి తరలిరండి..!!

**భూత్పూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధపోరాట వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఈ నెల 10న ఆదివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు భూత్పూర్ మండల రజక సంఘం నాయకుడు శివన్న గారి సురేష్ తెలిపారు. కార్య క్రమానికి రజక సంఘాల సభ్యులతో పాటు మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, వైస్ చైర్మన్ కెంద్యాల శ్రీనివాసులు, ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, సింగిల్ విండో ఛైర్మన్ అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయ ణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్ తదితరులు హాజరౌతారని, తెలంగాణ వీరాభిమానులు, అభిమానులు వర్ధంతి వేడుకలకు హాజరు కావాలని ఆయన కోరారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం గుండెపోటుతో స్టార్‌సత్తి(35)అనే యువకుడు మృతిచెందాడు. ఆరోగ్యం బాగాలేని కారణంగా వైద్యం చేయించుకోవడానికి కారులో వెళ్తుండగా మార్గమధ్యలో అకస్మాత్తుగా స్టార్‌సత్తికి గుండెపోటు వచ్చింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుడి కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అందరితో కలసిమెలసి ఉండే స్టార్ సత్తి మృతితో దేవరకద్రలో విషాధఛాయలు అలుముకొన్నాయి. జరిగిని సంఘటనను మృతుడి స్నేహితులు, కుటుంబసభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామంలో భాస్కర్ కిరాణం షాపు దగ్గరకు వెళ్లిన కుర్మయ్య అక్కడ ఏర్పాటు చేసిన అరుగు మీద కూర్చొని బొండాలు తెప్పించుకొని తింటూ ప్రమాదవశాత్తు క్రింద పడిపోయాడు. చుట్టు ప్రక్కల వారు గమనించి ఎంత లేపిన లేవకపోడంతో మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారమందించారు.

## కల్వకుర్తి షెటిల్ బ్యాడ్మింటన్‌కు నిధులు మంజూరు..

**కల్వకుర్తి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి షెడిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. వందేమాతరం ఫౌండేషన్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న షెటిల్ బ్యాడ్మింటన్ కోర్టుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే కోర్టు నిర్మాణానికి రూ.5లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో ఎమ్మెల్యేకు షెటిల్ బ్యాడ్మింటన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, సభ్యులు వీరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ నాగర్‌కర్నూల్ ఆగమవుతోంది...

మొదటి పేజీ తరువాయి భాగం...

చర్ల తిర్మాలపూర్, తాడూర్ గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012లో రాజకీయాల్లోకి వచ్చి 2014 నుంచి 2018, 2018 నుంచి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, చేయాల్సిన కార్యక్రమాలను తెలుసుకోవాలనే ప్రజా ప్రస్థాన పాదయాత్రను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బోనాలతో బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చెన్నకేశవస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**గండీడ్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** మండలంలోని గోవిందుపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ వరహగిరిగట్టు చెన్నకేశవస్వామి ఉత్సవాలలో శనివారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి వ్యక్తి దైవభక్తి కలిగి ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ గిరమొని లక్ష్మినారాయణ, గోవింద్‌పల్లి సర్పంచ్ రవిందర్ నాయక్, రామచంద్రారెడ్డి జోగుకృష్ణగౌడ్, రాజునాయక్ పాల్గొన్నారు.

## ప్రమాదకర బావిగుంత పూడ్చివేత..

**దేవరకద్ర, సెప్టెంబరు 09 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాపూర్ గ్రామంలో బిటి రోడ్డుపక్కన ప్రమాదకరంగా ఉన్న బావిగుంతను శనివారం పూడ్చివేశారు. ఈగోతి రోడ్డుపక్కనే ఉండటంతో ఎంతో ప్రమాదకరంగా మారింది. ఈసమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అట్టి గోతిని పూడ్చివేయించారు. దీంతో గ్రామస్థులతరపునసర్పంచ్ హన్మంతు ఎమ్మెల్యే ఆలకు, యంపీపీ రమాశ్రీకాం తయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## బిజెపి పార్టీ మేడ్చల్ అర్బన్ డిస్ట్రిక్ ఇంఛార్జిగా గిరమోని శ్రీనివాసులు

**గండీడ్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** బిజెపి పార్టీ మేడ్చల్ అర్బన్ డిస్ట్రిక్ ఇంఛార్జిగా గిరముని శ్రీనివాసులు శనివారం నియమితు లయ్యారు. గండీడ్ మండలం సల్కర్‌పేట గ్రామానికి చెందిన గిరమోని శ్రీనివాసులు భారతీయ జనతా పార్టీకి అందించిన సేవలను గుర్తించి బిజెపి రాష్ట్ర అధిస్థానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించి పదవిని బాధ్యతాయుతంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఖిల్లాలో అమృత కలశయాత్ర



**ఖిల్లాఘనాపురం,సెప్టెంబర్9,ప్రభాతవార్త:** ఖిల్లా ఘనాపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మేరీ మట్టిమేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమృత కలశయాత్ర శనివారం గ్రామంలో ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించే కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్, రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శ్రీశైలం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరీ మట్టి మేరా దేశ్ అమృత కలశయాత్ర ఎంతో పవిత్రంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర సమర యోధులను, మన గ్రామంలో పోలీసు అమరవీరులను, అమర సెనికులను, స్మరించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బుచ్చిబాబుగౌడ్ రాంరెడ్డి ఆశన్న ఆంజనేయులు శివశంకర్ సత్యనారయణ గోపాల్‌రెడ్డి సుంకరి ఆంజనేయులు రాంచందర్ భద్రయ్య రవీంద్రచారి ఈశ్వరయ్య ఈదమ్మ శాంతి శివ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఖిల్లాఘనాపురం,సెప్టెంబర్09,ప్రభాతవార్త:** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక గంగపుత్ర కాలనిలో వేలసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రావణ మాసం ఆఖరి శనివారం సందర్భంగా కాలని వాసులు గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి పల్లకి సేవలో భక్తులు అధిక సంఖ్యలో ఎపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాడ్పిటీసీ సామ్మ నాయక్ మాజీ ఎంపిటీసీ బెస్త గోఎపాల్ ఆంజనేయులు శ్రీనివాసులు బాలయ్య నారాయణ యాదయ్య ఈశ్వర్ వెంకటేష్ రామస్వామి నరేందర్ పిట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర అసెంబ్లీకి సుదర్శన్‌రెడ్డి దరఖాస్తు



**భూత్పూర్,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ బీఆర్ఎస్ మినహా మిగిలిన కాంగ్రెస్, బీజేపీల నుంచి గట్టి పోటి ఉంది. జిల్లాలోని దేవరకద్ర నియోజక వర్గం నుంచి కాంగ్రెస్, బీజేపీల నుంచి ఇద్దరికి మించి అభ్యర్థులు పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత రాష్ట్ర కార్యవర్గసభ్యుడు వి సుదర్శన్‌రెడ్డి రాష్ట్ర అధిష్టానికి అభ్యర్థన సమర్పించారు. సుదర్శన్‌రెడ్డి గత మూడు దశాబ్దాల కాలం నుంచి బీజేపీలో చురుకైన పాత్ర నిర్వర్తిస్తూ వస్తున్నారు. రాష్ట్రంలోను, జిల్లాలోను క్రియాశీలక పాత్ర పోషిస్తూ చురుకైన రాజకీయ నాయకుడిగా వెలుగొందుతున్నారనే చెప్పాలి. ఇక ఉదే అసెంబ్లీ స్థానానికి తనను అభ్యర్థిగా ప్రకటించాలని కోరుతూ మరో సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డి రాష్ట్ర అధిష్టానికి అభ్యర్థన సమర్పించారు. ఇదే స్థానం నుంచి మరో ఇద్దరు సీనియర్లు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు కూడా పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్‌నుంచి కూడా డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్), కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రధానంగా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది.



## వైభవంగా జల్దిబిందె మహోత్సవం

**కోయిల్‌కొండ,సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కోయిల్‌కొంలో ప్రసిద్ధి గాంచిన ఆది ఆంజనేయస్వామి జల్దిబిందె మహోత్సవ కార్యక్రమం జన సందోహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆది ఆంజనేయస్వామి దేవాలయము నుంచి భక్తజనం భజన సంకీర్తనలతో ముందుకు సాగుతూ జలాన్‌ఖాన్ బావి దగ్గరకు చేరుకుని అక్కడి బావిలో గంగామాతకు పూజలు నిర్వహించి బ్రాహ్మణోత్తములైన గురు జల్దిబిందెను నెత్తిన పెట్టుకుని ఊరేగిస్తూ స్వామివారి ఆలయానికి చేరుకుని పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి చెంతకు జల్ది బిందెను చేర్చి స్వామివారి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతమైన పశువైద్య శిబిరం

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కేశవాపూర్ గ్రామంలో శనివారం మండల పశు వైద్యాధికారి డా. రేవంత్ నేతృత్వంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బత్తుల మొగులయ్య ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు నిర్వహించారు. పశువైద్య శిబిరాలను గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామసర్పంచ్ బత్తుల మొగులయ్య రైతులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు జయప్రద, షాముద్దిన్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ వాసుదేవ్, గోపాల మిత్రలు రామకృష్ణ, వెంకోజీ, రామకృష్ణ, అలంబిక్ కంపెన సూపర్‌వైజర్ గంగాపురి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలకు వంట సామగ్రి అందజేత

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయానికి శనివారం వింజమూరు గ్రామ మాజీ సర్పంచ్, వ్యాపారవేత్త కుమ్మరి రాములు రూపాయలు లక్ష 14వేల విలువ గల వంట సామగ్రిని పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం తన వంతు సాయం అందిస్తానన్నారు. కస్తూర్బా పాఠశాల విద్యాలయంలో గ్రామీణ ప్రాంతపు విద్యార్థులే ఎక్కువగా ఉంటారన్నారు. అలాంటి విద్యార్థుల కోసం ముమ్ముందు మరింత సహాయాన్ని అందజేస్తానన్నారు. కార్యక్రమంలో వింజమూరు గ్రామ ఉపసర్పంచ్ భీమయ్య యాదవ్, మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు వాసునాయక్, పాఠశాల ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను..

# గడప గడపకు వెళ్లి వివరించాలి

■ బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చిన్న ఆంజనేయులుగౌడ్




మాట్లాడుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చిన్న ఆంజనేయులుగౌడ్

**ఖిల్లాఘనాపురం,సెప్టెంబర్9,ప్రభాతవార్త:** ఖిల్లా ఘనాపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఇంటికి వెళ్లి తెలపాలని బిఆర్ఎస్ మండల నాయకులు చిన్న ఆంజనేయులు గౌడ్ శనివారం ఉప్పర పల్లి సూరాయి పల్లి గ్రామాలలోలో నిర్వహించిన బిఆర్ఎస్ యూవ సమ్మేళనంలో అన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ యూవతను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన రాష్ట్ర ప్రజలు అందరిస్తున్నారు. అరవై ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం పది సంవత్సరాల్లలోలో ఎన్నో పథకాలు పెట్టి ప్రజలకు అవసరమయ్యే పనులు ఎన్నో చేశారు రైతజలకు పెద్ద పిటా వేసిన దేశంలో ఎక్కడ లేదు రైతే రాజుగా రైతులకు సమూచిత స్థానం కేసీఆర్ ఇచ్చారు. రైతు బందు రైతు భీమా దేశంలో ఎక్కడ లేదు కేవలం మన రాష్ట్రంలోనే ఉంది ఒక్క రైతులకే కాకుండా దళిత బంధు పథకం తెచ్చి దళితుల్లో కొత్త వెలుగులు నింపరు అన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డికి మన మందరం రుణపడి ఉండాలి వనపర్తి మొట్ట మొదటి బిసి మహిళా వ్యసాయ కళాశాల తెచ్చాడు రాష్ట్రంలో ఎక్కడ ఈ కళాశాల లేదు అలాగే జేఎన్‌టియు ఇంజనీర్ కళాశాల మెడకల్ కళాశాలలు తెచ్చారు ముఖ్యమంత్రి సహయనిది వల్ల ప్రతి గ్రామంలో లబ్ది పొంది ఉన్నారు అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారాక్ నుండి పేద ఇంటి ఆడపిల్ల పెళ్ళికి కేసియర్ మేనమామ అయ్యి లక్ష్య పదహారు అందిస్తున్నరు కావున ప్రతి గ్రామ యూవత మన ప్రభుత్వం చేసిన ప్రతి ఒక్క అభివృద్ధి పనులను గడప గడపకు వెళ్లి వివరించాలి యూవ సమ్మేళనంలు యూవత అందరు భాగ్యస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ కమిటీ సభ్యులు ఆంజనేయులు గౌడ్ శరత్ మల్లేష్ ఎంపిటిసి గోపాల్ గ్రామ సర్పంచ్లు నాయకులు రాంరెడ్డి సనత్ కుమార్ బాలరాజు రవీందర్ రెడ్డి పరమేష్ వివేక్ శివగౌడ్ లక్ష్మణ్ తదితరు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల జీవోలను ప్రభుత్వం సవరించాలి



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అమరచింత తహసీల్దార్‌కు వినతి పత్రం

**అమరచింత,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త:** వ్యవసాయ కార్మికులకు 1948 అమలు చేసిన జీవోలను సవరించాలని డిమాండ్ చేస్తూ శనివారం వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ, వ్యవసాయక కార్మికుల కూలీలకు కూలి ధరలు లేకపోవడం వల్ల వ్యవ సాయ కూలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు కూలి ధరలు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నుండి వ్యవ సాయ కూలీలకు జీవోలను సవరించకుండా ఉండడంవల్ల వ్యవసాయ కూలీలను అతి తక్కువ కూలీలు ఇస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు సంబంధించిన జీవోలను సవరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులపై లేబర్ అధికారులు ,రెవెన్యూ అధికారులు సమగ్ర నివేదన తయారుచేసి ప్రభుత్వానికి పం పాలని ఆయన అధికారులను కోరారు. వ్యవసాయ కూలీల హక్కుల సాధన కొరకురైతుల ఐక్యమత్యంగాఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్, బెక్కం విష్ణు,రమేష్, లక్ష్మణ్, దిలీప్,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి దాసర్‌పల్లి ఉపసర్పంచ్, నాయకులు

### కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి



**గద్వాల ప్రతినిధి,సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మల్దకల్ మండల పరిధిలోని దాసర్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ చిన్న భీమన్న, బిజ్వారం ఆశన్న, మాజీ ఉపసర్పంచ్ దేవన్నలతో కలిసి మాజీ ఎంపిపి తనయుడు వై. శ్రీనివాస రెడ్డిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతయ్యల ఆధ్వర్యంలో బిజ్వారం, దాసర్‌పల్లి, ఉలిగేపల్లి గ్రామాల బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో 200ల మంది కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో చేరారు చేరిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నాయకులను, ప్రజా ప్రతినిధులను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. మల్దకల్ మండలంలో మంచి పట్టున్న నాయకుడు వై. శ్రీనివాస్‌రెడ్డి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల అభినందనలు తెలిపారు. గద్వాల గడ్డపై పార్టీజెండా ఎగురవేసేందుకుగాను సమిష్టిగా ముందుకు పోవాలి సూచించారు. పార్టీలో చేరినవారు వార్డు మెంబర్లు దేవమ్మ హన్మంతు, ఆర్. రాజారెడ్డి, డి. సత్యరెడ్డి, కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షులు టి. మూర్తి, నర్సన్నగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దుబ్బన్న, సంతోష్‌నాయుడు, కర్రెన్న, లక్ష్మణ, ఆటో తిమ్మప్ప, సవారన్న, ఆంజనేయులు, నాగేంద్ర, సవారప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అటెండర్ గా చింతకుంట దాసు భార్య చింతకుంట కిష్టమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు,మాజీ పార్లమెంట్ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి చింతకుంట కిష్టమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. పార్టీఅన్ని రకాలుగా అండగా ఉంటుందని మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. దహన సంస్కరణల నిమిత్తం రూ.10వేల తెలుగుదేశం పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి.రాములు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సయ్యద్ జమీల్, రాష్ట్ర ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ టిడీపీ గౌస్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ దస్తగిర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు టిడిపి అధికారి ప్రతినిధి నందిమల్ల రమేష్, వనపర్తి పట్టణ ప్రచార కార్యదర్శి మహ్మద్ ఖాధర్, బాలకృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె పోస్టర్ విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు, ఏఐటియుసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సెప్టెంబరు 11 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య తెలిపారు. శనివారం జడ్చర్ల ఐసిడిఎస్ ఆఫీస్ దగ్గర సమ్మె పోస్టర్ విడుదల చేసి అనంతరం అంగన్‌వాడి టీచర్లను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడి ఉద్యోగులు 48 సంవత్సరాలుగా పని చేస్తున్నారని చెప్పారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఐసిడిఎస్‌లో పని చేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నారని అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు ఏవి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ స్వయంగా అంగన్‌వాడి వర్కర్ పేరు బాగాలేదు అని చెప్పి టీచర్స్‌గా మార్చారు కానీ అందులో తమకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. టీచర్లతో సమానంగా వేతనాలు రాకపోగా ఎలాంటి సౌకర్యాలకు తాము నోచుకోలేదని, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రాడ్యుయేట్ ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్స్‌కు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాగి కృష్ణయ్య, కార్యదర్శి సరోజ, రాజ్యలక్ష్మి, మంజుల, రేణుక, సుశీల, సావిత్రి, మెహబూబాబేగం పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ

### ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**చిన్నంబావి,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదలకు అండగా నిలుస్తోందని సీఎం కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలు ఎంతోఎ రుణపడి ఉన్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చిన్నంబావి మండలం అమ్మయిపల్లి గ్రామానికి చెందిన కురుమయ్య కు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం వారి పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సి ఎం ఆర్ ఎఫ్ పథకం కింద లక్ష రూపాయల ఎల్వోసిని మంజూరు చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధితులు తమ వినతిని మన్నించి లక్ష రూపాయల ఎల్వోసిని మంజూరు చేయించినందుకు సిఎం. కేసీఆర్ కి,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి కురుమయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మయిపల్లి గ్రామా సర్పంచ్ చక్రధర్ గౌడ్, చెల్లెపాడు గ్రామ సర్పంచ్ నరసింహా తదితరులు ఉన్నారు.

## చలో కోకాపేట పోస్టర్ ఆవిష్కరణ



**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** హైదరాబాద్ లోని కోకపేటలో సగర ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సందర్భంగా జిల్లా సగర సంఘం అధ్యక్షులు మోడల తిరుపతయ్య సగర ఆధ్వర్యంలో శనివారం సగర సంఘం భవనంలో చలో కోకాపేట్ పోస్టర్ విడుదల చేశారు. జిల్లా నలుమూలల గ్రామ, పట్టణాల నుంచి వేలాదిగా సగర బంధుమిత్రులు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునాచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంగం జాయింట్ సెక్రెటరీ చీర్ల విష్ణు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా కోశాధికారి కురుమూర్తి సగర,నాయకులు గొబ్బూరి చంద్రయుడు సగర,పెద్ద నాగులు సగర,చీర్ల జనార్దన్ సగర, వనపర్తి పట్టణ అధ్యక్షులు సుగురు మురళి సగర,ప్రధాన కార్యదర్శి వెంకటేష్ సగర,జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు విజయ్ సగర, వనపర్తి పట్టణ కోశాధికారి చీర్ల ఆంజనేయులు సగర, చీర్ల రాములు సగర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమధాంద్ర మహాభాగవత సప్తాభవం



**కెటిదొడ్డి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీ మధాంధ్ర మహాభాగవత సప్తాభవం ప్రోగ్రాంలో భాగంగా చివరి రోజు కావడంతో మహాభాగవత సప్తాభవం చదివి వినిపించిన వారికి ఆలయ పెద్దలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార సమితి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థికి పాముకాటు

**వీపనగండ్ల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** వీపనగండ్లకు చెందిన సాంఘిక సంక్షేమ పాఠశాలను మండల కేంద్రంలో సరియైన భవనం లేపి కారణంగా కొత్తకోటలోని ఒక ప్రైవేట్ బిల్డింగ్ కు తరలించారు. కానీ అక్కడ విద్యార్థులకు సరైన వసతులు లేక ఇప్పటికీ రెండు నెలల క్రితం ఒక విద్యార్థి పాముకాటు ప్రమాదం నుండి భయపడ్డాడు. కొత్తకోట మండలం అమడబాకుల గ్రామ శివారులో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలలో శనివారం ఉదయం 9 గంటలకు కాల కృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వెళ్లిన (కల్వకొల్లు చెందిన ) వై.నిఖిల్ 5వ తరగతి విద్యార్థికి పాము కరిచినట్లుగా అనిపించిందని చెప్పాడు. విషయం తెలిసిన అక్కడి అధికారులు వెంటనే విద్యార్థిని వనపర్తిలోని ఏరియా హాస్పిటల్ కి తరలించి చికిత్స చేయించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ప్రమాదానికి సంబంధించి పాఠశాల ప్రధానోపాధ్యాయుని వార్త విలేఖరి చరవాణి ద్వారా సంప్రదించగా విద్యార్థికి ఏమి కరిచిందో తెలియదు. విద్యార్థి పక్కనుండి పొదలలోకి ఏదో వెళ్ళినట్టు అనిపించిందని ముందు జాగ్రత్తగా చర్యగా వనపర్తి ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్ళి చికిత్స చేయించి తల్లిదండ్రులకు అప్పగించామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సోషల్ వెల్ఫేర్ పాఠశాలను మండల కేంద్రానికి తరలించాలని కోరారు.

## సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులుగా లక్ష్మణ్‌నాయక్ ఎన్నిక



సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులుగా లక్ష్మణ్‌నాయక్‌కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్9 ప్రభాతవార్త:** సేవాలాల్ సేన నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా వెల్దండ మండలం పోచమ్మ గడ్డకు తాండకు చెందిన లక్ష్మణ్ నాయక్ ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లాలునాయక్, ప్రధాన కార్యదర్శి జయరాంనాయక్, గోవర్ధన్, సజ్యానాయక్, మండల అధ్యక్షులుగా శ్రీనునాయక్, ఉపాధ్యక్షులుగా ఇస్లావత్‌రాజు, శ్రీను, పాండు నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరంలక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూజిల్లాలోని అన్నిమండలాల్లో నూతన మండల కమిటీలను ఏర్పాటు చేసి గిరిజన సమస్యలపై పోరాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శిక్షణ శిబిరానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**కల్వకుర్తి, సెప్టెంబర్09 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో జరిగిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా, బ్లాక్, మండలాల అధ్యక్షులు సంస్థాగత అంశాలపై శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. తరలివెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు మోతిలాల్‌నాయక్, బిచ్యానాయక్, ప్రభాకర్‌రెడ్డి తరలివెళ్లారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్09 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు ఈ నెల 3న నారాయణపేటలో నిర్వహించిన జాతీయ స్థాయి కుంగ్‌ఫూ కరాటే చాంపియన్ షిప్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శనివారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వెల్దండ గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి మాస్టర్లు చందు, రవిలతో కలిసి బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలోనాయకులు పిల్లి దేవేందర్, కొండల్, బద్రీ తదితరులు ఉన్నారు.

## బస్సు ఎక్కుతూ జారిపడ మహిళకు తీవ్రగాయాలు

**నారాయణపేట ప్రతినిధి,సెప్టెంబరు9 ప్రభాతవార్త:** మండలంలోని సంగంబండ గ్రామానికి చెందిన సావిత్రమ్మ (58) మక్తల్ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతూ జారపడి కాళ్లకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. కొత్తకోటలో ఉన్న కూతురు చూడ్డానికని మక్తల్ బస్టాండ్‌లో బస్సెక్కుతూ తోపులాటలో జారిపడగా ముందు కాళ్లపై బస్సు టైరు వెళ్లడంతో తీవ్రంగా గాయపడగా బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న కంట్రోలర్స్ ప్రభాకర్, ఆంజనేయులు, మహమూద్ హుటాహుటిన మక్తల్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



**ధరూర్,సెప్టెంబరు9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులను ముందుస్తు అరెస్టు చేశారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ ద్వారా నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాజీవ్‌రెడ్డి పార్టీ అధికారంలోకి రాగానే భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు రంజిత్, శ్రీను, నరసిం హులు, నరేష్, సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక యజ్ఞ కార్యక్రమం



**గద్వాల ప్రతినిధి,సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా పట్టణం వేదనగర్ శ్రీ దయానంద విద్యామందిర్‌లో వైదికపురోహితులు సవిత ఆచార్య హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రావణమాస సామూహికయజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో51 మంది దంపతులు యజ్ఞోపవితాలుధరించి భక్తిశ్రద్ధలతో సామూహిక యజ్ఞ కార్య క్రమంలోపాల్గొన్నారు. పాఠశాలకరస్పాండెంట్‌పుట్టశ్రీనివాసఆర్య, హరిప్రసాద్‌రెడ్డి, సత్యకుమార్, హరిచరణ్, కళ్యాణ్, చంద్రమౌళి, వరలక్ష్మి, సుజాత, రూప, కళ్యాణి, ఐశ్వర్య, పాఠశాల కార్యవర్గ సభ్యులు, పూర్వ విద్యార్థుల గ్రూప్‌పాఠశాలవిద్యార్థి, విద్యార్థినిలు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎం సహాయనిధి గొప్పవరం

**కెటిదొడ్డి,సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాలజిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని గంగన్‌పల్లి, ఇర్కిచేడ్ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు చిన్న జంగిలప్పకు రూ. 19 వేలు,జయప్పకు రూ.9 వేల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులు సీఎం సహాయనిధి ద్వారా 50 శాతం డబ్బుల రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్, సింగిల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్న దృశ్యం




# ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా ఉంటాం

- హెల్త్‌కార్డుల విషయం ప్రభుత్వం దృష్టికి..
- పనిచేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి
- ట్రస్మా ఆధ్వర్యంలో సిఎన్ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు9 ప్రభాతవార్త:** ప్రైవేట్ ఉపాధ్యాయులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభు త్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం జడ్చర్లలోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సిఎన్ఆర్ ఫౌండేషన్ సహకారంతో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లకు హెల్త్ కార్డులు అందజేసే విష యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గమనించాలని కోరారు. గతంలో కనీసం మౌలిక వసతులైన తాగడానికి నీరు, విద్యుత్, రోడ్లు, రవాణా వ్యవస్థ కూడా సరిగ్గా లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పవర్ హాలిడేస్ లేవని, నిరంతరంగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, సాగునీరు, తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు లేవన్నారు. కంపెనీలు కూడా రావడంతో 15 వేల మందికిపైగా ఉద్యోగాలు చేస్తూ జడ్చర్లలో నివసిస్తున్నారన్నారు. ఉద్యమ నాయకుడేకెసిఆర్ ముఖ్యమంత్రిగా రావడంతో తెలంగాణ వచ్చాక ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులలో చాలా మార్పు వచ్చిందన్నారు. గతంలో విద్యార్థులు ప్రాజెక్టులు, నీళ్ల చూడాలంటే శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు మనమదే అతిభారీ ప్రాజెక్టులో నిర్మితమవుతున్నవని అన్నారు. ఈనెల 16న సీఎం కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని మొదటి పంపు నార్లాపూర్ వద్ద మోటార్ ప్రారంభించేందుకు రానున్నట్లు చెప్పారు. 200 మీటర్ల లోతులో 9 కి.మీకు పైగా ఉదండాపూర్ వద్ద అండర్ టన్నెల్ పనులు పూర్తయ్యాయని, ఇప్పుడే ప్రతి ఒక్కరు వెళ్లి ఒకసారి చూసి ప్రభుత్వం ఏ స్థాయిలో పని చేస్తుందో గుర్తించాలన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, పనిచేసే ప్రభుత్వానికి వెన్నంటే ఉండాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి రవిందర్, సంగీత నాటక అకాడమి మాజీఛైర్మన్ బాద్మి శివకుమార్, సంగీత నాటక అకాడమి మాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, ఎంఈఓ మంజులాదేవి, ట్రస్మా జిల్లా కార్యదర్శి ఆయుబ్‌ఖాన్, పట్టణ కార్యదర్శి నరేష్, కౌన్సిలర్లు నందకిశోర్‌గౌడ్, దేవా, సుంకసారి రమేష్, చైతన్యచౌహాన్, నాయకులు శ్రీశైలం యాదవ్, కొంగలి జంగయ్య, డానిష్, ఇమ్ము నాగిరెడ్డి, హఫీజ్, అంజి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.










## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర

### ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో భాగంగా శనివారం తాడూర్ మండల కేంద్రం చర్ల తీర్మలాపూర్, ఎండబెట్ల గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్‌ప్రభుత్వం రాక ముందు, తాను ఎమ్మెల్యే కాక ముందు ఎండబెట్ల గ్రామం ఎలా ఉన్నది, ప్రస్తుతం తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత ఎలా ఉందో ప్రజలు గమనించాలని ఆయన అన్నారు. ప్రధానంగా కేసరి సముద్రంలో గతంలో నీళ్ల ఉండేవి కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేఎల్ఐ ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తుండటంతో కేసరి సముద్రంలో 365 రోజులు చెరువు అలుగు పారుతుందని, గతంలో రాత్రి 7 తర్వాత ఎండబెట్ల మీదుగా ప్రయాణం చేయాలంటే ప్రజలు భయపడేవారని, నేడు 12 గంటలు అయిన ప్రయాణం చేయడానికి ప్రజలకు వీలుగా కేసుర సముద్రాన్ని మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చామన్నారు. గత పాలకుల హయంలో ఎండబెట్ల గ్రామానికి నాయకులు వస్తే ఖాళీ బిందెలతో మహిళలు స్వాగతం పలికేవారని, ప్రస్తుతం బోనాలతో స్వాగతం పలుకుతున్నారన్నారు. గత పాలకుల హయంలో గ్రామానికి రూ.5లక్షల నిధులు వచ్చాయంటే సంతోషపడేవాళ్లని, నేడు కోట్లాది రూ॥లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని, నేనుబ్రతికి ఉన్నంత వరకు ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర ద్వారా మిగిలిపోయిన పనులను పూర్తి చేయడంతో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, వైస్ ఛైర్మన్ బాబురావు, కోఆప్షన్ సభ్యులు ముస్తాక్ అహ్మెద్, కౌన్సిలర్లు కరుణ్‌లాల్, జక్క రాజు, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

## పదవ బెటాలియన్‌లో కాళోజీ నారాయణరావు జయంతి

**ఇటిక్యాల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల 10వ బెటాలియన్‌లో కమాండెంట్ ఎన్‌వి. సాంబయ్య ఆధ్వర్యంలో శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమాండెంట్ ఎన్వీ సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కవులలో కాళోజీ ప్రముఖులని తన కవితలతో తెలంగాణ ప్రజలను ప్రభావితం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఎంతో కృషి చేశారన్నారు. ఎలాంటి సందర్భంలోనూ ఏ పదవులకు గాని, ఎలాంటి ప్రలోభాలకు తలదించని తత్వం కాళోజీ సొంతమని ప్రజల గొడవను తన గొడవగా భావించి పోరాడిన మహాశాలి అందుకనే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుని పుట్టిన రోజును తెలంగాణ రాష్ట్ర మాండలిక దినోత్సవంగా జరుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్‌లు సాంబశివరావు, అనిల్‌కుమార్, బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, అనిల్‌కుమార్, బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. మనీ, ఆర్ఐలు రాజారావు, రాజు, వెంకటేశ్వర్లు, గోపాల్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.







## అంబేద్కర్ ఒకేషనల్ కాలేజీలో అడ్మిషన్లు

ఇటిక్యాల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గల అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎంఎల్‌టి ఎంపిహెచ్ డబ్ల్యూ, ఈటి కోర్సులలో అడ్మిషన్లు కలవని డా. ప్రేమ్‌కుమార్ తెలిపారు. పై కోర్సులలో విద్యార్థులు అడ్మిషన్లు పొందాలనుకునే వారికి ఈనెల 16వ తేదీన చివరి తేదీ అని అడ్మిషన్ల కోసం కాలేజీని సంప్రదించవచ్చని అలాగే ఫోన్ నంబర్లు 94920 26600, 9703440031ను కూడా సంప్రదించవచ్చని ఆయన సూచించారు.







## పౌష్టికాహారం అందించాలి

ఉట్కూర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎర్రగట్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా పోషకాహారం గురించి గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికలు, విటమిన్స్, ఐరన్ ఉన్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని దానివల్ల పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సావిత్రి, గర్భిణీ బాలింతల కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ద్యాగదొడ్డి గ్రామస్తులు

### ఆహ్వానించిన జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ

ధరూర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : జిల్లా కేంద్రం లోని జడ్పీ ఛైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని ద్యాగదొడ్డి గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు 30 మంది కాంగ్రెస్ పార్టీలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో చేరారు. ఖాజా, మహేష్, గోపాల్, రామంజి, పరుశ, కృష్ణ, జగ్గప్ప, లక్ష్మణ్, హను మంతు తదితరులు పార్టీలోకి ఆహ్వానించారు. కార్య క్రమంలో అల్వాల రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, కొండపల్లి రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.










## రాజీమార్గం ద్వార కేసుల పరిష్కారం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.ఆర్.సునీత

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఒక చక్కని మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.ఆర్.సునీత అన్నారు. సుప్రీం కోర్టు, రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు శనివారం వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిధిగా జిల్లా న్యాయమూర్తి యం.ఆర్.సునీత హాజరయ్యారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజనీ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ ను ఉద్దేశంచి జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ఇరు వర్గాల వారు రాజీమార్గంతో కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. పోలీస్ స్టేషనన్లు, కోర్టులు న్యాయానికి పెద్దపీట వేస్తున్నాయని రాజీమార్గంతోనే అందరికీ న్యాయం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వి.రజినీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మోహన్ కుమార్ యాదవ్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జివై.జానకి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి. బి రవి కుమార్ న్యాయవాదులు, పుష్పలత, శోభారాణి, జయలక్ష్మీ, డి.కృష్ణయ్య పాల్గొన్నారు.













